Visit us @ http://epaper.suryaa.com



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

బుధవారం, 16 అక్టోబర్ 2024
పేజిలు : 08

## డిసెంబర్ నాటికి భగీరథ నీటిని అందించాలి
### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి బ్యూరో, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :



వచ్చే డిసెంబర్ నాటికి మిషన్ భగీరథ నీటిని కామారెడ్డి మున్సిపల్, 215 ఆవాసాలకు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున సదాశివనగర్ మండలం దగ్గి గ్రామం వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు ఆగిపోయిన ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 195 కోట్లతో మంజూరైన మిషన్ భగీరథ పైప్ లైన్ పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. సదాశివనగర్ మండలం దగ్గి గ్రామం ...

మిగతా 3 లో..

## అంగన్వాడి కేంద్రంలో పిల్లల హాజరు శాతాన్ని పెంచాలి
### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి బ్యూరో, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :



సూపర్వైజర్ లు, సి.డి.పి.ఒ. లు అంగన్ వాడీ కేంద్రాలను పర్యవే క్షణలు చేయాలని, అంగన్ వాడీ కేంద్రాల పిల్లల హాజరు శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున సదాశివనగర్ మండలం ఆడ్లూర్ ఎల్లారెడ్డి లోని అంగన్ వాడీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించి, కేంద్రంలోని ప్రతీ ఒక్క పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా అంగన్ వాడీ టీచర్, సూపర్వైజర్ లు పర్యవేక్షణ చేయాలని అన్నారు. విద్యార్థుల బరువు, ఎత్తు లను కలెక్టర్ పరిశీలించారు. తక్కువ బరువు గల విద్యార్థులను గుర్తించి పౌష్టికాహారం అందించాలని తెలిపారు. కేంద్రంలోని పిల్లలకు ఆట, పాటలను నేర్పించాలని, మంచి విద్యాబుద్ధులు ...

మిగతా 5 లో..

## బాన్సువాడ లో ముస్లింల భారీ ర్యాలీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :

- మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి
- బాన్సువాడ లో ముస్లిం దుకాణాలు బంద్



కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో మహ్మద్ ప్రవక్త పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన యూపీకి చెందిన స్వామీ పై కఠిన చర్యలు తీసుకోవాలని ముస్లిం మత పెద్దలు డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం బాన్సువాడ బంద్ నిర్వహించారు. స్వచ్ఛందంగా వ్యాపార దుకాణాలు మూసి ఉంచారు. పూజారిగా పనిచేసే స్వామీ అనుచిత వ్యాఖ్యలు ...

మిగతా 5 లో..



## గల్ఫ్ మోసాలను అరికట్టేదెప్పుడు!

మోర్తాడ్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :

ఏళ్ళు గడిచినా గల్ఫ్ మోసాలు మాత్రం ఆగడం లేదు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ట్రావెల్స్ యజమానులు,గల్ఫ్ ఏజెంట్లు బాధితుల ఆర్థిక పరిస్థితులను ఆసరగా చేసుకొని, వారికీ మాయమాటలు చెప్పి బుట్టలోవేసుకొంటున్నారు. గల్ఫ్ మోసాల పై పత్రికల్లో వార్తలు వచ్చిన స్పందించే వారు కరువయ్యారు. కుటుంబ పోషణ భారంగా మారి చేసిన అప్పులు తీర్చలేక ఇక్కడ చేసేది ఏమిలేక గల్ఫ్ బాటను ఎంచుకొంటున్నారు. నకిలీ విజాలతో గల్ఫ్ దేశాలకు పంపుతున్న పలు ట్రావెల్స్ యాజమాన్యం అందినకాడికి డబ్బులు దండుకొని బాధితులకు టోకరావెస్తున్నారు. గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారి పరిస్థితులు దారుణంగా ఉంటున్నాయి. కొందరికి కంపెనీలో పనులు దొరకిన తగిన జీతభత్యాలు లేవు. మరికొందరు కంపెనీ విజా లేక విజిటింగ్ విజా పై వచ్చినట్లు అక్కడికి చేరుకొన్న తరువాత తెలియగానే చేసేదిఏమిలేక బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదిస్తున్నారు. కుటుంబ సభ్యులకు డబ్బులు పంపలేక, అక్కడ బ్రతకడం కష్టతరమై, పనిదొరకకా నిద్రలేమితో అనారోగ్యపాలు అవుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుంది. కొందరైతే సరైన సమయానికి తిండి దొరకకా అప్పుల ఊభినుండి బయట పడే మార్గం లభించక అతిగా అలోచించి మానసికమైన క్షోభకు గురై గుండె పోటుతో మృతి చెందిన వారున్నారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా చూసినట్లయితే గల్ఫ్ ఏజెంట్ల సంఖ్య సుమారు 3 నుండి 4 వందలకు పైగా ఉన్నట్లు......

మిగతా 6 లో..

## రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాలపై కేంద్రం డిపాజిట్ చేసిన నిధులెక్కడ...?
### పిసిసి అధ్యక్షులు తెలుసుకొని మాట్లాడాలి - ఎంపి అర్వింద్

నిజామాబాద్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :

నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో నిర్మాణ చేస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి నిధులను డిపాజిట్ చేసిందని ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు. రైల్వే బ్రిడ్జిల నిర్మాణం కోసం కేంద్రం 2021 సంవత్సరంలో నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి డిపాజిట్ చేసిందని, డిపాజిట్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించిందని ఆయన ఆరోపించారు. జిల్లాలో చేపడుతున్న రైల్వే బ్రిడ్జిల నిర్మాణాలపై మంగళ వారం కలెక్టర్ కార్యాలయంలో అధికారులు, కాంట్రాక్టులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపీ అరవింద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డిపాజిట్ చేసిన నిధులు దారి మలిచిన విషయాన్ని



సమీక్ష సమావేశంలో వెల్లడైందని తెలిపారు. డిపాజిట్ నిధులు ఏమయ్యాయో..

మిగతా 6 లో..

# చిన్నారులకు పోషక లోపం లేకుండా చూడాలి

**బిక్కనూర్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

ఐదు సంవత్సరాల లోపు చిన్నారులలో పోషక లోపం లేకుండా వారి తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని, వారికి బలమైన పోషక పదార్థాలను అందించాలని, ఆర్ బి ఎస్ కే వైద్య బృంద సభ్యులు డాక్టర్ మనోజ్, డాక్టర్ అమిత చెప్పారు. మంగళవారం మండలంలోని స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో పోషక లోపంతో బాధపడుతున్న ఐదు సంవత్సరాలలోపు పిల్లలను గుర్తించి వారికి వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ యాదగౌడ్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎం మాధవి, ఆశా కార్యకర్తలు రేణుక, కీర్తి, అంగన్వాడి టీచర్లు చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాలలో విధ్వంసం సృష్టించిన వారిని శిక్షించాలి

**బిక్కనూర్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో రెండు రోజుల క్రితం గుర్తుతెలియని దుండగులు వెనుక డోర్ ద్వారా పాఠశాలలోనికి ప్రవేశించి విద్యార్థులకు సంబంధించిన మంచినీటి ట్యాంకును, పైపులను ధ్వంసం చేసిన వారిని పోలీసులు గుర్తించి కఠినంగా శిక్షించాలని, పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణు డిమాండ్ చేశారు. మంగళవారం పాఠశాలను సందర్శించి ధ్వంసమైన పైపులైను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయం లాంటి పాఠశాలలోని మంచినీటి పైపులను ధ్వంసం చేయడం హేయమైన చర్య అని, త్వరలో దాతల సహాయంతో పాఠశాల చుట్టూ సీసీ కెమెరాలు బిగించడం జరుగుతుందని, అలాగే పాఠశాలలో నైట్ వాచ్ మెన్ పోస్టు ఖాళీగా ఉందని, వెంటనే నైట్ వాచ్ మెన్ ను నియమించాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనాథ్, నాయకులు సరస్వతి ప్రభాకర్, సుబ్బారావు, సొసైటీ డైరెక్టర్ ఉప్పరి సాయిలు తదితరులు పాల్గొన్నారు



# రైతుల కోసం సహాయ సహకారాలు అందించాలి

**బిక్కనూర్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

రైతుల కోసం తమవంతుగా సహాయ సహకారాలు అందించాలని ఏడిఏ అపర్ణ అన్నారు. మంగళవారం స్థానిక రైతు వేదికలో ఇటీవల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన పాత రాజు, వైస్ చైర్మన్ పాపనోళ్ల స్వామి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన మద్ది చంద్రకాంత్ రెడ్డిలను మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకువస్తామని, అధికారులు రైతులకు నూతన వ్యవసాయ విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని రాధారెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినోద్, మౌనిక, నికిత్ రెడ్డి, లతా, ప్రియాంక నాయకులు రైతులు పాల్గొన్నారు



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**బిక్కనూర్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రభుత్వ వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం క్వింటాకు 2320 మద్దతు ధర కల్పించిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, వైస్ చైర్మన్ స్వామి, సొసైటీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,ఎమ్మార్వో శివప్రసాద్, ఏ డి ఏ అపర్ణ, వ్యవసాయ అధికారిని రాధారెడ్డి, సింగిల్ విండో సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు, రైతులు పాల్గొన్నారు



# డీఎస్సీలో ఉద్యోగం పొందిన హరీష్ ను సన్మానించిన మాజీ జడ్పిటిసి

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**



హరీష్ ను సన్మానిస్తున్న మాజీ జడ్పిటిసి

ఉపాధ్యాయ అర్హత పరీక్షలో అర్హత పొంది ఎస్ జి టి ఉపాధ్యాయునిగా ఉద్యోగం సాధించిన నాగిరెడ్డిపేట్ మండలంలోని మల్తుమ్మెద గ్రామానికి చెందిన హరీష్ ను మంగళవారం స్థానిక మాజీ జడ్పిటిసి మనోహర్ రెడ్డి మిఠాయిలు తినిపించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు, విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు వంశి గౌడ్, మల్తుమ్మెద గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన యువతిని సన్మానించిన మాజీ జడ్పీటీసీ

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**




బెస్త కావేరిని సన్మానిస్తున్న మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని గోపాల్ పేట్ గ్రామానికి చెందిన బెస్త సంగయ్య నవనీత కుమార్తె కావేరి వరంగల్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీట్ సాధించడంతో మంగళవారం స్థానిక మాజీ జడ్పీటీసీ ఉమ్మన్న గారి మనోహర్ రెడ్డి విద్యార్థిని కావేరికి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతు మధ్య తరగతి కుటుంబానికి చెందిన కావేరి అత్యుత్తమ వైద్య విద్య సీటును పట్టుదలతో చదివి సీటు సంపాదించడం గ్రామానికి ఎంతో గర్వకారణమన్నారు. వైద్య విద్య లోనూ పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉత్తమ డాక్టర్గా రాణించాలని, గ్రామానికి మంచి పేరు తీసుకురావలన్నారు. కోర్సు పూర్తిచేసిన అనంతరం డాక్టర్ గా నిరు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.బెస్త కావేరి నీ ఆదర్శంగా తీసుకొని గ్రామీణ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ ఎస్ నాయకులు సంతోష్ గౌడ్, కిరణ్, మొహమ్మద్,ఫరీద్, వంశీకృష్ణ గౌడ్, లక్ష్మీ కాంతం,సాయిలు తదితరులు పాల్గొన్నారు..

# ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**



మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ నూతనంగా ఎన్నుకోబడిన పద్మ శ్రీకాంత్ ను నాగిరెడ్డి పేట్ మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు, నాగిరెడ్డిపేట్ మాజీ సర్పంచ్ బోయిని విట్టల్, కాంగ్రెస్ పార్టీ గోపాల్ పేట్ గ్రామ అధ్యక్షుడు శేఖర్, లు మున్సిపల్ చైర్మన్ ను కలిసి శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు కోరారు.

# జివ్వాడిలో ఒక ఇంట్లో చోరీ

**గాంధారి, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**



గాంధారి మండలం జివ్వాడి గ్రామంలో ఒక ఇంట్లో దొంగతనం జరిగినట్లు గాంధారి ఎస్ఐ ఆంజనే- యులు తెలిపారు. చోరీ జరిగిన ఇంటిని పరిశీలించిన ఎస్ఐ వివరాలు తెలిపారు. జివ్వాడి గ్రామానికి చెందిన వడ్ల పండరి దసరా పండుగ సందర్భంగా తన అల్లుడు స్వామి సొంత ఊరు సంగమేశ్వర్ గ్రామనికి వెళ్ళాడు. పండుగా తర్వాత తిరిగి మంగళవారం ఉదయం జివ్వాడి గ్రామానికి చేరుకొని ఇంటికి వెళ్లగా ఇంట్లో వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. ఇంట్లో దాబాపై నుండి ఇంట్లోకి చొరబడి బెడ్ రూమ్ లో గల బీరువా తాళం పగలగొట్టి అందులోగల పది తులాల వెండి, ఇత్తడి వస్తువులు, బిందెలు, చెంబులు, దీపంతాలు దొంగలించుకొని పోయారు. బాధితుడి అల్లుడు కమ్మరి స్వామి పిర్యాదు మేరకు, సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

# కాచాపూర్ లో పశు వైద్య శిబిరం విజయవంతం

**బిక్కనూర్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**



మండలంలోని కాచాపూర్ గ్రామంలో మంగళవారం జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ దేవేందర్ పశువులల్లో సోకే గాలికుంట వ్యాధి నివారణ కోసం టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు పశు వులలో వచ్చే వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వాయించవద్దని, ఎలాంటి సమస్య ఉన్న స్థానిక పశుసంవర్ధక శాఖ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ప్రదీప్, భరత్, గోపాలమిత్రలు సురేష్, మహేష్ గౌడ్, సందీప్ రైతులు పాల్గొన్నారు

# నీటి సరఫరాపై శిక్షణ తరగతులు

**గాంధారి, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**




గ్రామాలలో నీటి సరఫరా నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రతలపై గ్రామ పంచాయతీ సిబ్బందికి నాలుగు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎల్లారెడ్డి డివిల్పిఓ సురేందర్ తెలిపారు. మంగళవారం గాంధారి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సిబ్బంది కి ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సరఫరా విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పైప్ లీకేజిలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని అన్నారు. మైనర్ రిపేర్, క్లోరినేషన్,నీటి ట్యాంకుల శుభ్రత వెంటనే చేయాలన్నారు. క్లోరినేషన్ కిట్ల ద్వారా క్లోరిన్ టెస్టు చేయాలన్నారు. శిక్షణ కాలంలో చెప్పిన విషయాలను నేర్చుకొని గ్రామాలలో నీటి సరఫరా లో లోపాలు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం - సిపిఐ మండల కార్యదర్శి ఏ. విట్టల్ గౌడ్

**కోటగిరి, అక్టోబర్ 13, సూర్య మేజర్ న్యూస్ :**

కోటగిరి మండల కేంద్రంలో అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ 4వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వర్ధంతి సభను ఉద్దేశించి సిపిఐ మండల కార్యదర్శి ఏ. విట్టల్ గౌడ్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ సింగరేణి కార్మిక పక్షపాతిగా ఉంటూ 5 సార్లు శాసనసభ్యులుగా ఎన్నికై అసెంబ్లీలో ప్రజా సమస్యలపై కార్మికుల సమస్యల పై పరిష్కారం కోసం కృషి చేశారని, తెలంగాణ పోరాటంలో భాగంగా ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో తెలంగాణ ఏర్పాటుకై పార్లమెంట్లో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారని తెలంగాణ ఏర్పాటు కోసం ఆట పాట మాట రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం నిర్వహించారని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి.



**చిత్రపటాలకు దండ వేస్తున్న చిత్రం**

సుధాకర్, సిపిఐ జిల్లా నాయకులు ఓమయ్య , చిత్రపటాలకు పూలమాలవేసినివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నల్ల గంగాధర్,భుడాల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నాటికి భగీరథ నీటిని అందించాలి -జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**(మొదటిపేజీ తరువాయి..)**

వద్ద పైప్ లైన్ పనుల్లో రాయి ఏర్పడి పనులు ఆగిపోయా- యని, బ్లాస్టింగ్ చేయవలసి ఉన్నదని, ఆర్డీఓ అనుమతి కావాలని ఇంజనీరింగ్ అధికారులు కోరగా వెంటనే అనుమతించాలని ఆర్డీఓ కు కలెక్టర్ సూచించారు. మరికొంత కల్వర్టు ల పనులు అటవీ భూముల్లో చేయవలసి ఉన్నందున జిల్లా అటవీ అధికారి అనుమతులు కావాలని తెలుపగా, అట్టి అనుమతులు ఇవ్వాలని డి.ఎఫ్. ఒ. ను కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి 44 వెంబడి పైప్ లైన్ వేయుటకు ఎన్.హెచ్. ప్రాజెక్ట్ డైరెక్టర్ అనుమతులు కావాలని కోరగా, వెంటనే అనుమతించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పనుల్లో భాగంగా 41 కి.మీ. పైప్ లైన్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటీకి పూర్తిచేసి నీరు సరఫరా చేయాలని కలెక్టర్ మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం మల్లన్న గుట్ట వద్ద ఉన్న నీటి శుద్ధి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. నీటి శుద్ధి విధానం, నాణ్యత లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. నిజామాబాద్






కే.రాజేంద్ర కుమార్, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సి.ఈ. ఒ. చందర్, ఈఈలు నరేష్, రమేష్, డిప్యూటీ ఈ ఈ లు నవీన, కే.ఎల్.ఎస్.ఆర్. గుత్తే దారు అర్షిద్ అలీఫ్, ఇతర ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను మంజూరు చేసిన ఎమ్మెల్యే

**రాజంపేట, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

రాజంపేట మండలం, అర్గొండ గ్రామానికి చెందిన సిందుజ అనే యువతికి తమ సహాయ హస్తాన్ని చాచారు. సిందుజ అనారోగ్యంతో తీవ్రంగా బాధపడుతుండగా, వైద్యులు ఆమెకు ఆపరేషన్ తప్పనిసరి అని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న సిందుజ కుటుంబం, వైద్యం కోసం అవసరమైన ఖర్చులను భరించలేక ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి ఈ సమస్యను తీసుకువచ్చారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ తక్షణమే స్పందించారు. పేద ప్రజలకు తన వంతు సహాయం చేయాలనే తన ఆలోచనతో, ప్రభుత్వం తరఫున చికిత్స కోసం సిందుజ కుటుంబానికి రూ. 2,50,000 విలువైన ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్)ను మంజూరు చేశారు. మదన్ మోహన్ ఈ సత్వర స్పందనకు సిందుజ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తన అనారోగ్యానికి ఆర్థికంగా తోడ్పాటు అందినందుకు సిందుజ, కుటుంబం ఎంతో ఉపశమనాన్ని పొందింది. ఇది కేవలం ఒక వ్యక్తికి సహాయం మాత్రమే కాదు, ప్రజలకు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్న నమ్మకాన్ని పెంచే ఉదాహరణగా మారింది. పేద ప్రజలు, ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారు, ప్రభుత్వ సహాయం ఎలా అందించవచ్చో, ప్రభుత్వ కార్యక్రమాలు ఎలా ఉపయోగపడవచ్చో ఎమ్మెల్యే మదన్ మోహన్ మరల మరోసారి చూపించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఆయన అండదండలతో, అనేక మంది ప్రజలు తమ ఆరోగ్య సమస్యలకు, ఇతర



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

Lr. No.10532/CMRF-LOC 2024

To
The Director,
M/s Nizams Institute Of Medical Sciences Punjagutta

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s Nizams Sciences Punjagutta Hyderabad(R) towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the Sri Madan Mohan Rao K , MLA - dt.:08-10-2024

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Smt K. Sindhuja, D/O Sri K. Sathyam, H.No.4-48/1, Argonda, Nizamabad Dist. PIN-503110 to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000/-(Rupees Two Lakh Fifty Thousand Only) to undergo FTP Decompensive Cranictomy.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
Sri Madan Mohan Rao K ,
MLA - Yellareddy
Smt K. Sindhuja,
D/O Sri K. Sathyam,
H.No.4-48/1, Argonda, Nizamabad Dist. PIN-503110

ఆర్థిక సమస్యలకు సమాధానాలను పొందుతున్నారు. ఈ సందర్భంలో మదన్ మోహన్ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఆపదలో ఉన్న వారికి తక్షణమే సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

# మాల్తుమ్మెద లో భక్తి శ్రద్ధలతో ఘనంగా దర్గా ఉత్సవాలు

## - భారీగా తరలివచ్చిన భక్తులు

**నాగిరెడ్డి పేట్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

నాగిరెడ్డి పేట్ మండలంలోని మాల్తుమ్మెద గేటు వద్ద గల సూఫీ షా మొహ్మద్ అబ్దుల్ వాహెద్ షత్తారీ ఉల్ ఖాద్రీ దర్గా ఉర్సు ఉత్సవాలు సోమవారం రాత్రి భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. దర్గా పీఠాధిపతి సూఫీషా మొహ్మద్ అబ్దుల్ రహీం షత్తారీ ఉల్ ఖాద్రీ ఆధ్వర్యంలో దర్గా ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఉర్సు ఉత్సవాలలో సంగారెడ్డి జిల్లా అన్నాసాగర్ దర్గా పీఠాధిపతి హజ్రత్ సూఫీ షా మొహమ్మద్ ఖలీల్ హుస్సేన్ షత్తారీ ఉల్ ఖాద్రీ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై దర్గా ఉత్సవాలను ప్రారంభించారు.సోమవారం ఖురాన్ పఠణం తో ఉత్సవాలు ప్రారంభించారు. అనంతరం మాల్తుమ్మెద గ్రామానికి చెందిన విఠల్ రెడ్డి, నర్సింహా రెడ్డి గార్ల ఇంటి నుంచి గంధం, చాదర్ లను బ్యాండ్ మేళాలతో ఊరేగింపుగా దర్గాకు తీసుకువచ్చి దర్గాపై సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం



రాత్రి ఖవ్వాలీ కార్యమం నిర్వహించారు. కుల,మతాలకు అతీతంగా వివిధ మండలాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నాసాగర్ దర్గా పీఠాధిపతి హజ్రత్ సూఫి షా మొహమ్మద్ ఖలీల్ హుస్సేన్ షత్తారి ఉల్ ఖాద్రీ, మాల్తుమ్మెద దర్గా పీఠాధిపతి మొహమ్మద్ రహీం షత్తారి ఉల్ ఖాద్రీ, గోపాల్ పేట్ దర్గా పీఠాధిపతి సూఫి షా మొహమ్మద్ శరీఫోద్దీన్ ఖాద్రీ, తదితరులు పాల్గొన్నారు..

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**లింగంపేట్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

- సన్న రకం,దొడ్డు రకం వరి వేరువేరుగా కొనుగోలు చేయాలి
- రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి
- ప్రత్యేక అధికారి సురేందర్





వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని ప్రత్యేక అధికారి సురేందర్ అధికారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించిన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న రకం,దొడ్డు రకం వరి ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేయాలని దాని కోసం ఫ్లెక్సీ పెట్టి సపరేట్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రతి రైతు ఫామ్ పాండ్ నిర్మించుకునే విధంగా కమ్యూనిటీ ఫిష్ పాండ్ ఏర్పాటు చేసుకునే టట్లు అవగాహన కల్పించాలన్నారు.మరుగుదొడ్లు కట్టుకొని కుటుంబాలకు మరుగుదొడ్లు కట్టుకునేటట్లు,ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకునే విధంగా కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రభుత్వ కార్యాలయం నందు ఇంకుడు గుంతలు నిర్మించాలని చెప్పారు.ప్రతి గ్రామంలో పారిశుద్ధ పనులు ఎప్పటి కప్పుడు చేపట్టాలన్నారు. అనంతరం బాయన్ పల్లి గ్రామంలో ఫిష్ ఫండ్ యూనిట్, చేపల దాన యంత్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రమేష్ బాబు, ఎంపీడీవో నరేష్,ఎంపిఓ మలహరి,వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, ఏపీఓ చాముంతల శ్రీనివాస్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు,వివిధ గ్రామాల కార్యదర్శిలు,ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, పాల్గొన్నారు.

# రామారెడ్డి మండలంలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**కామారెడ్డి, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**


రామారెడ్డి మండల కేంద్రంలోని ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది పద్మ భూషణ్ పద్మ విభూషణ్ భారతరత్న వంటి అత్యున్నత బిరుదులను పొంది భారతదేశ పదకొండవ రాష్ట్రపతిగా క్షిపణి శాస్త్రవేత్తగా దేశానికి సేవలందించిన మహనీయుడు అబ్దుల్ కలాం గారి జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలదండ వేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పిహెచ్సి డాక్టర్ సురేష్ గారు గ్రామపంచాయతీ సెక్రెటరీ క్రాంతి కుమార్ గారు మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ రవీందర్రావు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగెల శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధ రాములు



ఈసన్నపల్లి టీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ముచ గంగాధర్ బి ఆర్ ఎస్ నాయకులు జంగం లింగం డాక్టర్ సుధాకర్ లక్ష్మణ్ మోషన్ పూర్ లక్ష్మణ్ కన్నాపూర్ రాజారెడ్డి మరియు రవి గ్రామపంచాయతీ సిబ్బంది శ్రీధర్ రాజనర్సు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆగి ఉన్న లారీని ఢీ కొని వ్యక్తి మృతి

**మాక్లూర్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**



ఆగి ఉన్న లారీని ఢీ కొని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఏఎస్ఐ కథనం ప్రకారం మాక్లూర్ మండలం మాణిక్ భండారు చెక్క వద్ద ఆగి ఉన్న లారీని ఢీ కొని నిజామాబాద్ గౌతంనగర్ కు చెందిన బాబూరావు (39) మేస్త్రీ మంగళవారం ఆర్మూర్ నుండి నిజామాబాద్ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఘటన చోటుచేసుకుంది. మృతిని భార్య లత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ గంగాధర్ తెలిపారు.

# శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయంలో అన్న ప్రసాద వితరణ

**కామారెడ్డి, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**



ఈ రోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కి నగర్ లో గల శ్రీ పరంజ్యోతి భగవతి భగవానుల ఆలయంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది నేటి కార్యక్రమానికి అన్నదాతలుగా లక్ష్మి భర్త లింబారెడ్డి దంపతులు ముందుకు రావడం జరిగిందని వారికి పరంజ్యోతి మానవ సేవా సమితి తరపున అభినందనలు తెలపడం జరిగిందన్నారు. అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకు రావాలని ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో 350 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించడం జరిగిందన్నారు. అన్నదానం చేయాలనుకున్న జిల్లా కల్కి ఆఫీసు సంప్రదించాలని అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పట్టణంలోని పలువురు మధ్యతరగతి అనేకమంది ఈ భోజన సౌకర్యాలను వినియోగించుకుంటున్నారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సేవ చేసుకునే కార్యక్రమాన్ని కలిగించుకుంటున్నారు.

# గ్రామ పంచాయతీల ఆడిట్

**నాగిరెడ్డి పేట్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**



నాగిరెడ్డిపేట గ్రామపంచాయతీలో ఆడిట్ నిర్వహిస్తున్న ఆడిట్ అధికారి

2023-24 ఆర్థిక సంవత్సరం కు గాను నాగిరెడ్డి పేట్ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో ఆడిట్ అధికారి అనిల్ కుమార్ ఆడిట్ నిర్వహిస్తు న్నారు. మంగళవారం నాగిరెడ్డిపేట గ్రామపంచాయతీ కార్యాలయానికి సంబంధించి 2023- 24 ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీకి మంజూరైన వివిధ ప్రభుత్వ నిధులు, గ్రామ పంచాయతీ ఆదాయం, వాటి ఖర్చుల లావాదేవిల పై ఆడిట్ అధికారి ఆడిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కార్తీక్ కుమార్ తదుతరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పిల్లల హాజరు శాతాన్ని పెంచాలి - జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

(మొదటిపేజీ తరువాయి..) నేర్పించాలని తెలిపారు. కేంద్రాలలో పిల్లలు తప్పని సరిగా హాజరయ్యే విధంగా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం కేంద్రంలోని పిల్లలకు,



బాలింతలు, గర్భిణీలకు అందిస్తున్న భోజనం లను కలెక్టర్ వంట గది లో పరిశీలించారు. భోజనానికి ముందు విద్యార్థులు వారి చేతులను కడిగే పద్ధతులను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శి కి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఇఓ చందర్, సూపర్వైజర్, సి.డి.పి.ఓ. తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీట్ సాధించిన కావేరిని సన్మానించిన మాజీ ఎంపీపీ

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్ పేట్ గ్రామానికి చెందిన బెస్త సంగయ్య నవనీత కుమార్తె కావేరి వరంగల్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీట్ సాధించడంతో మంగళవారం మాజీ ఎంపీపీ దివిటీ రాజ్ దాస్ కావేరి కి శాలువాతో సన్మానించి



కావేరిని సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ రాజ్ దాస్

అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ దివిటీ రాజ్ దాస్ మాట్లాడుతు,కావేరి వైద్య విద్య సీట్ను పట్టుదలతో చదివి సీటు సంపాదించడం గ్రామానికి ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామస్తులు నవాజ్, పోశయ్య, కాంతం, తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేట్ మండల ప్రత్యేక అధికారిగా రత్నం

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**



బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రత్యేక అధికారిణి రత్నం

నాగిరెడ్డిపేట్ ప్రత్యేక అధికారిగా ఎల్లారెడ్డి ఏడీఏ రత్నం మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు నాగిరెడ్డిపేట మండల ప్రత్యేక అధికారిగా లక్ష్మీ ప్రసన్న కొనసాగగా ఎల్లారెడ్డి ఏడీఏ గా విధులు నిర్వహిస్తున్న రత్నం సెలవు పై ఉండడంతో ఆమె స్థానంలో ఎల్లారెడ్డి ఇంచార్జి ఏడీఏ గా లక్ష్మి ప్రసన్న నియామకం కావడంతో మండల ప్రత్యేక అధికారిగా కొనసాగారు. ప్రస్తుతం ఎల్లారెడ్డి ఏడీఏ గా విధులు నిర్వహిస్తున్న రత్నం మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారీ, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## దేశాభివృద్ధి కంపెనీ యాజమాన్యం నిర్వహిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

**కామారెడ్డి, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

దేశాయి బీడీ కంపెనీ యాజమాన్యం కార్మికుల నుండి సంవత్సరానికి 20 కోట్ల రూపాయలను వసూలు చేస్తున్నందుకు నిరసనగా మన కష్టం మనకు కావాలని రేపు అనగా 16వ తేదీ నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేశ బీడీ కంపెనీ ముందు జరిగే ధర్నాకు బీడీ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా అధ్యక్షులుకే.చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కంపెనీ యాజమాన్యం ఎన్నడు లేని విధంగా జిల్లాలో 20 జీబులు వేసుకొని అన్ని కారానాలు తిరుగుతూ కార్మికుల నుండి వసూలు చేసిన 20 కోట్ల రూపాయలు తిరిగి ఇవ్వాల్సి వస్తుందని ధర్నా కార్యక్రమానికి పోవద్దు అని కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కాబట్టి కార్మికులు ఇవన్నీ పక్కకు పెట్టి మన నుండి వసూలు చేసిన 20 కోట్ల రూపాయల దోపిడిని అరికట్టడానికి జరిగే ధర్నాను జయప్రదం చేయాలి. జిల్లాలో ఉన్న ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ 16 నాడు సిరిసిల్లా రోడ్ లోని దేశ బీడీ కంపెనీ ముందు ఉదయం 11 గంటలకు జరిగే ఈ ధర్నాకు హాజరై కార్మికుల పక్షాన



యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

నిలవాలని కోరుతున్నాం. జిల్లా సిఐటి నాయకులు ఇతర పార్టీ నాయకులు బీడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొంటారని ఆయన తెలిపారు.

## కామారెడ్డి జిల్లాలో కత్తి పోట్ల కలకలం

**కామారెడ్డి, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

- పాత కక్షలతో ముగ్గురుపై కత్తులతో దాడులు
- ముగ్గురికి గాయాలు ఒకరి పరిస్థితి విషమం

కామారెడ్డి జిల్లాలో సోమవారం అర్ధరాత్రి ఓ గ్రామంలో పాత కక్షలు నేపథ్యంలో కత్తిపోట్ల కలకలం సృష్టించింది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం లింగంపల్లి గ్రామంలో కత్తి పోట్ల సంఘటన కలకలం రేపాయి. లింగంపల్లి గ్రామానికి చెందిన గుండెల్లి చిన్న సాయిలు కుమారులు మోహన్, అనిల్ కు అదే గ్రామానికి చెందిన మరొక వర్గానికి చెందిన వ్యక్తితో గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల గ్రామస్తులు ఇరువర్గాలకు సర్ది చెప్పారు .అది మనసులో పెట్టుకున్న మరో వర్గానికి చెందిన సంతోష్ ,ప్రదీప్ మరొక స్నేహితుడు కలిసి సాయిలు కుటుంబం పై కత్తులతో దాడికి పాల్పడ్డారు .ఈ దాడిలో మోహన్, సాయిలు ,అనిల్ కు గాయాలయ్యాయి. ఈ ఘటనలో సాయిలు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది .బాధితుల ఫిర్యాదు మేరకు సదాశివ నగర్ రు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పాత కక్షలు





వల్లే కత్తి పోట్ల సంఘటన జరిగిందని సదాశివ నగర్ పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికి సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్ ఎస్సై పోలీస్ సిబ్బంది కలిసి గ్రామంలో జరిగిన కత్తి పోట్ల ఘటనపై విచారణ జరిపారు. బాధ్యులైన వారిపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## బాన్సువాడ లో ముస్లింల భారీ ర్యాలీ

(మొదటిపేజీ తరువాయి..) అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అనంతరం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్తపై




అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇరువురిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని, దేశంలో అన్నిమతాల సోదరభావంతో మెలుగుతున్నారు. వారు అలాంటి దేశాన్ని ఒక మతం పేరుతో విభజించాలనుకోవడం సరైంది కాదన్నారు. దేశానికి స్వాతంత్యం రావడానికి కారకులైన నాయకులలో ముస్లిం వర్గానికి చెందిన నాయకులు కూడా ఉన్నారనే సంగతిని మరువరాదన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు వారి స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం ముస్లింలను టార్గెట్గా ఎంచుకోవడం సరైంది కాదన్నారు. దేశంలో ఉన్న ప్రజలందరికీ ఏ హక్కులైతే వర్తిస్తాయో ఆ హక్కులన్నీ కూడా ముస్లింలకు వర్తిస్తాయనే సంగతి నేతలందరూ గుర్తెరగాలన్నారు. కావున ఇప్పటికైనా ముస్లింలను తక్కువ చేసి మాట్లాడే పద్ధతులకు స్వస్తి పలికి సోదరభావంతో కలిసి మెలసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నేతలు అబ్దుల్ వాహాబ్, ఎజాస్, షాహబ్, దావుద్, మత పెద్దలతో పాటు, ముస్లింలు యువకులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల రికార్డ్ అసిస్టెంట్ మృతి

## - సంతాపం తెలిపిన కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది..!

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**



ఎల్లారెడ్డి మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రికార్డు అసిస్టెంట్ గా పని చేసినటువంటి ధర్మ పాల్ మృతి చెందారు.రోజు మాదిరిగా రికార్డు అసిస్టెంట్ ధర్మపాల్ కళాశాలకు విధులకు హాజరు కావడంతో ఒక్కసారిగా దమ్ము రావడంతో హుటాహుటిన కామారెడ్డి ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రికార్డు అసిస్టెంట్ ధర్మంపాల్ మృతి పట్ల తోటి ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.ఆయన అందించిన సేవలు మరువలేనివాని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ,వైస్ ప్రిన్సిపల్ చంద్రకాంత్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాలపై కేంద్రం డిపాజిట్ చేసిన నిధులెక్కడ...?

## పిసిసి అధ్యక్షులు తెలుసుకొని మాట్లాడాలి - ఎంపి అర్విందు

**(మొదటిపేజీ తరువాయి..)** రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లాలో ఏడు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. ఒకటి పూర్తి కాబడిందని, మరో నాలుగు నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. బోధనలో చేపట్టే రైల్వే ఓవర్ బ్రిడ్జి, రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులు త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. మాధవ నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి మాత్రమే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్మాణం చేపడుతున్నాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు విడుదల చేయకపోవడంతో పనుల్లో జాప్యం జరుగుతున్నాయన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించనప్పటికీ పనులు జరుగుతున్నాయని తెలిపారు. నిధులు విడుదల చేసి ఆయా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులపై వాస్తవ పరిస్థితులను తెలుసుకోకుండా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపణలు చేయడం తాగదన్నారు. పనులన్నీ రాష్ట్రం ప్రభుత్వం దగ్గరనే పెండింగ్లో ఉన్నాయని ఎంపి అరవింద్ గుర్తు చేశారు. పీసీసీ అధ్యక్షులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఎడపల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**ఎడపల్లి, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దసరాకు ముందు సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహిస్తారు. కనీ నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం కేంద్రంలో ప్రతి సంవత్సరం దసరా అనంతరం సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహిస్తారు. అంతంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బతుకమ్మ పండుగ మంగళవారం రోజు నిర్వహించారు. ఏటా దసరా అనంతరం పౌర్ణమి కి ముందు మంచి రోజు చూసి బతుకమ్మ పండుగ జరపడం అనవాహితీగా వస్తుంది. ఈ గ్రామంలో దసరా తర్వాత బతుకమ్మ పండుగ నిర్వహించడానికి కారణాలు పై గ్రామస్తులు రెండు కథలుగా చెప్పారు. ఆడపడుచుల కోసం ఆలస్యంగా దసరా పండుగను ఆడపడుచుల అత్తవారింట్లో ఉంటారు. దసరాకు ముందు పండగ జరిపి అత్తారింటి నుంచి ఆడపడుచులు వచ్చే వీడ్కోలుగా కనుక దసరా తర్వాత బతుకమ్మ పండుగ నిర్వహించడం అందరికీ కలిసి పండుగ ఘనంగా నిర్వహించుకుని దసరా తర్వాత బతుకమ్మ జరుపుకుంటారు. మరో కథనం ప్రకారము దేశ్ముక్ గడి పాలనలో గ్రామస్తులు గడి వద్ద తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగ జరుపుకునే వారు. తొమ్మిది రోజుల తర్వాత సద్దుల బతుకమ్మ రోజు నిమజ్జనానికి బయలుదేరి అయితే ఒకరోజు ముందు దేశ్ముఖ సిపాయి తుపాకి పేల్చి పేల్చే ప్రయత్నంలో పొరపాటుగా అదుపుతప్పి సిపాయి మృతి చెందాడు. దీంతో చనిపోవడంతో అరిష్టంగా భావించి అప్పటికప్పుడు బతుకమ్మ పండుగ దసరా ముందు జరపడం లేదు. దసరా తర్వాత పౌర్ణమికి ముందు మంచి రోజు సద్దుల బతుకమ్మ నిర్వహించడం ప్రారంభించారు. గున్నపులు పేరించడం మహిళలు ఆడపడుచులు రకరకాల పువ్వులతో అలంకరించి 20 రోజుల ముందే గుణగపువ్వు సేకరణ కొన్ని కిలోమీటర్ల





నుంచి ఈ పువ్వులు తెచ్చి పెద్ద పెద్ద బతుకమ్మలు తయారు చేస్తారు.పోటీపడుతూ గున్నపులు బతుకమ్మ నిలువెత్తు భారీగా బతుకమ్మలు తయారు చేయడంతో దేశముగడి ముందుల దాస్ హనుమాన్ మందిర్ దగ్గర, బతుకమ్మ ఆడుతూ పాడుతూ పాటలతో పిల్లలు పెద్దలు మహిళలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అను పాటలతో ఒకే సి పోయేసి బతుకమ్మ ప్రధాన రహదారి కూడలి వీర హనుమాన్ బతుకమ్మ ఆడుతూ ప్రధాన రహదారి కూడలితో వెళ్తూ మంగల్పాడు చౌరస్తా బతుకమ్మ ఆడుతూ పెద్ద ఎత్తున బతుకమ్మలను చెరువు వరకు తీసుకెళ్ళు నిమజ్జనం చేస్తారు.ఇదుపులో భారీ బతుకమ్మ నిమజ్జానికి పురుషులు తీసుకెళ్లను ఆయనే వేదిక జరుగుతుంది. ప్రజా ప్రజా ప్రతినిధులు పోలీసులు శాంతి భద్రత బందోబస్తు నిర్వహించారు.

# గల్ఫ్ మోసాలను అరికట్టేదెప్పుడు..!

**(మొదటిపేజీ తరువాయి..)**





సమాచారం. వీరందరు ఒక సిండికెట్ గా మారి గల్ఫ్ బాధితుల ఉసురుపోసుకొంటున్నారు. ఒకవేళ ఈ ఎజెంట్ల పై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన ఫలితం దక్కదు. ఎజెంట్లు అందరు ఏకమై బాధితులకు చుక్కలు చూపిస్తారు. దింతో గల్ఫ్ ఏజెంట్ల పై పోరాటం చేయలేక బాధితులు ఛతికిలపడిపోతున్నారు. ఆర్థికంగా, రాజకీయ పరంగా ఎదిగిన ఏజెంట్లు కాలర్ ఎగరేసుకొని దర్జాగా బాధితుల కళ్ళముందే తిరుగుతుంటారు. బాధితులు డబ్బులు రాబట్టుకోలేక మనసీకంగా క్రుంగిపోతున్నారు. చేసిన అప్పులు తీర్చడం కోసం వ్యవసాయ భూమి ఉన్నవారు అమ్ముకొని అప్పులు తీర్చుకొంటారు. ఎలాంటి ఆస్తిపాస్తులు లేని వారు కూలి నాలి చేసి అప్పులు తీర్చే ప్రయత్నం చేస్తుంటారు. పిల్లల చదువులకు, కుటుంబ పోషణ కోసం అష్టకష్టాలు పడిన వారి బ్రతుకులు మాత్రం మారడం లేదు. గతంలో ఒక ట్రావెల్స్ పెట్టాలంటే ప్రభుత్వ అనుమతులతో పాటు 50 లక్షల డిపాజిట్, బ్యాంకు గ్యారంటీ ఇవ్వాల్సి ఉండేది. అంతేగాకుండా గల్ఫ్ పోయే వ్యక్తి నుండి 30 వేలకు మించి డబ్బులు తీసుకోకూడదు. ఇది కేవలం పైకి అధికారికంగా చూపే లెక్కలు మాత్రమే. అనధికారికంగా మాత్రం ఇష్టానూసారంగా డబ్బులు లాగుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వెళ్లడం లేదు. ఇదిలా ఉండగా 2017 డిసెంబర్ 27 న గత ప్రభుత్వ హయాంలో ఢిల్లీ కేంద్రంగా ఎన్ ఆర్ ఐ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో అప్పటి వరకు కొనసాగుతున్న గల్ఫ్ ట్రావెల్స్ యజమానులు చెల్లించే 50 లక్షల డిపాజిట్ గ్యారంటీని 8 లక్షలకు అప్పటి ప్రభుత్వం కుదించింది. ఇక ఇది అమలుచేయడం తరువాయి రాష్ట్ర వ్యాప్తంగా కేవలం అనుమతి పొందిన ట్రావెల్స్ 2017 లో 44 వరకు ఉండగా ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యల్లో పెరిగిపోయాయి. ఇక లైసెన్స్ డిపోజిట్ 8 లక్షలకు చేరగానే ప్రతి జిల్లాలో 20 నుండి 30 వరకు ట్రావెల్స్ అనుమతులతో నడుపుతున్నారు. ఇక అడ్డ అదుపు లేకుండా పోయింది. రాష్ట్ర వ్యాప్తంగా అనుమతులు లేని ట్రావెల్స్ సుమారు 3 వేల నుండి 5 వేల వరకు ఉండవచ్చుననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా పేద, నిరుపేదలను శ్రమదోపిడీకి గురిచేస్తూ, ఆర్థికంగా దెబ్బతిస్తున్న నకిలీ ఏజెంట్ల పై, అనుమతుల పేరిట చెలామణి అవుతున్న ట్రావెల్స్ యాజమన్యాల పై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా చూడాలని గల్ఫ్ బాధితులు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

# మోర్తాడ్ లో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**మోర్తాడ్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**



మండల కేంద్రంలో ఎ పి జె అబ్దుల్ కలాం 96 జయంతి వేడుకలను మండల దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం సంఘం సభ్యులు రైల్వే స్టేషన్ కు వెళ్లే రోడ్డు ప్రక్కన గల జ్యోతిబాపూలే విగ్రహం వద్ద అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అధ్యక్షులు ఎమ్. రాజారాం పత్రిక ప్రకటన విడుదల చేశారు. భారత 11 వ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్ర వేత్త భారత దేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించారని ప్రకటనలో తెలిపారు. భారత రాష్ట్రపతి కి ముందు రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ,ఇస్రో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేశారన్నారు. ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి, ప్రయోగవాహన, సాంకేతికత అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. 1998 లో భారతదేశ పోక్రాన్ 11 అణుపరీక్షలలో కీలకమైన, సంస్థగత, సాంకేతిక, రాజకీయ పాత్ర పోషించాడని కొనియాడారు. ఈ కార్యక్రమం లో జమాల్, రాజశేఖర్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ రూరల్ సిఐని కలిసిన బీర్కూరు పట్టణ నాయకులు

**బీర్కూర్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**



బాన్సువాడ రూరల్ సిఐని మంగళవారం రోజు బీర్కూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బాన్సువాడ రూరల్ సిఐగా అశోక్ నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బీర్కూరు మండలానికి చెందిన ఎక్స్ ఎంపీపీ రఘు తో పాటు స్థానిక నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ స్థానిక కాంగ్రెస్ నాయకులు శశికాంత్, సందీప్, సాహెబ్ రావ్, అవారి గంగారాం, యమా రాములు, మన్నాన్ తదితరులు ఉన్నారు.

## ప్రమాదవశత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

**ఎడపెల్లి, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**



ఎడపల్లి మండలంలోని మంగళ్ పాడు గ్రామంలో మంగళవారం అబ్బు గొండ వయసు (57 )సంవత్సరాలు నిన్న రాత్రి అందజ 9 గంటల సమయంలో ఇంట్లో నుండి కలకృత్యాలకని చెరువు కట్ట దగ్గరకు వెళ్ళాడని, తరువాత గంట వరకూ కూడా రాకపోయేసరికి ఇతను వెళ్లి చూడగా ప్రమాదవశాత్తూ చెరువులో పడి చనిపోయాడని, ,వెంటనే అందులో నుండి తీసి ఆసుపత్రి కి తరలించగా అప్పటికే మరణించారని, వైద్యులు చెప్పడంతో,తదుపరి చర్య నిమిత్తం దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కమ్మర్పల్లీ, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**



2001బి2002 సంవత్సరము పదవ తరగతి విద్యార్థులు కమ్మర్పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు మంగళవారం రోజున 15/10/2024 న స్థానిక పద్మశాలి సంఘ భవనంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది మధ్యాహ్నం భోజనం తరువాత తరగతి గదుల్లో సంబరంగా అల్లారు ముద్దుగా గడిపిన చిన్న నాటి ఆట పాటల సన్నీ వేషాలు గుర్తుకు చేసుకుంటూ ఒకరిని ఒకరు మాట్లాడుకోవడం జరిగింది ఇలా కొన్ని సంవత్సరాలు తరువాత కలుసుకోవడం మళ్ళీ పునర్జన్మ ఇచ్చినంత ఆనందం కలిగినట్లు ఆనంద వ్యక్త పరిచారు . ఈ కార్యక్రమానికి ఆనాటి గౌరవ గురువులు రుక్మయ్య,దామోదర్,రాజేశ్వర్, గంగాధర్ సార్లను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకొని విద్యార్థిని విద్యార్థులు ఆ నాటి మధురస్మృతులు జ్ఞాపకం చేసుకొని ఆనందంతో ఉత్సాహంగా గడిపారు. 2001బి2002 సంవత్సరపు విద్యార్థులు గుడ్ల నవీన్,సుధాకర్,జగన్,ప్రవీణ్,రమేష్,నరేష్, బాలరాజ్, బాల్ రెడ్డి,అరుణ్ రెడ్డి, భూపేశ్,అనిల్,విద్యార్థినిలు సృజన,స్రవంతి,మంజుల,సృజన, పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజు రీయంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి - పిడిఎస్ యు డిమాండ్

**నిజామాబాద్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**




రాష్ట్రంలో గత మూడు ఏళ్ల నుండి రూ.6వేల కోట్లకు పైగా పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయాలని పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ డిమాండ్ చేశారు. మంగళవారం నిజామాబాద్ నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం పట్ల చిత్తశుద్ధితో పనిచేసి సమస్యలు పరిష్కారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం విద్యారంగం పట్ల అనుసరిస్తున్న విధానాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవలంబిస్తుందని ఆరోపించారు. ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో తీవ్ర అలసత్వం వహిస్తుందన్నారు. గత 3ఏళ్లుగా ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే చాలా రకాల ప్రవేశ పరీక్షలు పూర్తి అయ్యి ఉన్నత చదువులకు వెళ్ళేవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులు అప్పులు చేసి మరీ సర్టిఫికేట్స్ తీసుకుంటున్నారని తెలిపారు. ఒక్క ప్రక్కన విద్యార్థులు ఇబ్బందులు, మరోవైపు యాజమాన్యాలు అప్పులు, జీతాలు చెల్లించలేమని సోమవారం నుంచి కళాశాలల బంద్ కు పిలుపునివ్వడ బాధాకరమన్నారు. ప్రభుత్వం యాజమాన్యాలతో చర్చించి పేద, మధ్యతరగతి విద్యార్థులకు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగంలోని డిగ్రీ, పిజి కళాశాలలో ఎక్కువ మంది పేద, మధ్యతరగతి, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులు ఉన్నారన్నారు. ప్రభుత్వ మొండి వైఖరి వలన తీవ్రంగా నష్టపోతారని అన్నారు. విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం చేస్తూనే విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులను విడుదల చేయక పోవడం దుర్మార్గమన్నారు. తెలంగాణలో ఉన్నత విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం ఫీజులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల విద్యార్థి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పిసిఎస్యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.నరేందర్, డాక్టర్ కర్క గణేష్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్, జిల్లా నాయకులు మహిపాల్, నాయకులు మమత, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మండల రైతు కన్వీనర్

**మాచారెడ్డి, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**



మండల కేంద్రంలోని స్థానిక సింగిల్ విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ పూల్ చందు నాయక్ తో కలిసి మండల రైతు కన్వీనర్ రావుల ప్రభాకర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం క్వింటల్ కు 2 ,320 రూపాయల మద్దతు ధర కల్పిస్తుందని కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

## ఆరుదైన ఆపరేషన్ ద్వారా 4.5 కేజీల కంతి ని తొలగించిన డాక్టర్ ఇ.రవీంద్ర మోహన్

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**



ఎల్లారెడ్డి సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ లో అరుదేనా ఆపరేషన్ ద్వారా నాలుగు కేజీల కంతిని తొలగించినట్లు డాక్టర్ ఈ రవీంద్ర మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు వివరాల్లోకి వెళితే సోమవారం మెగావత్ లలిత 41 కామారెడ్డి జిల్లాలోని పిట్లం మండలం లోని పిట్లం తాండ కు చెందిన 4.5 కిలోల గడ్డ (కంతి) ను గర్భసంచి నుండి తొలగించినట్లు తెలిపారు మెగావత్ లలిత, గత 6 నెలలు గా కడుపు నొప్పి తో బాధపడుతూ పలు హాస్పిటల్ లో తిరుగుతూ చికిత్సలు చేసుకున్నట్లు ఎక్కడ తగ్గకపోవడంతో సోమవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని రాజంపేట సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోగత పది తారికున అడ్మిట్ అయ్యారు. డాక్టర్ డాక్టర్ రవీంద్ర మోహన్ అదునాతనమైన పలు పరీక్షలు చేసి గర్భసంచిలో నాలుగున్నర కేజీల గడ్డ (కంతి) ఉన్నట్లు తెలుసుకున్నారు అన్ని పరీక్షలు నిర్వహించి సోమవారం మెగావత్ లలితకు సోమావారం ఆపరేషన్ చేసి గర్భసంచినీ తొలగించి 4.5 కిలోల కంతినీ హైదరాబాద్ లోని బయోస్కోపి కేంద్రానికి పంపించినట్లు డాక్టర్ ఈ రవీంద్ర మోహన్ తెలిపారు చికిత్స పొందిన మెగావత్ లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కోలుకుంటుందని అన్నారు

# జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**




ఎల్లారెడ్డి మండలం లోని మల్లాయి పల్లి గ్రామానికి చెందిన గడ్డం భూమయ్య గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడు ఎలాంటి చికిత్స తీసుకున్నా కూడా అతని ఆరోగ్యం నయం కాకపోవడంతో డబ్బులు వృథాగా ఖర్చు అవుతున్నాయని బాధపడుతుండేవాడు 15వ తారీఖు నాడు ఇంటి నుండి బయటకు వెళ్తున్నాను అని చెప్పి ఇంటి నుండి వెళ్ళినాడు ఆ తర్వాత భూమయ్య భార్య అయిన పద్మకు గ్రామస్తులు తన భర్త ఆయన భూమయ్య గ్రామ శివారులో గల గడ్డం లక్ష్మీకాంతం పొలంలో చింత చెట్టుకు చీరతో ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడని చెప్పగా వెంటనే పద్మ ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో పిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపినారు

# కంప్యూటర్ కోర్సు కు వెళ్ళిన అమ్మాయి ఆచూకీ కోసం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**మాచరెడ్డి, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**



మాచరెడ్డి మండల కేంద్రానికి చెందిన పొదర్ల లహరి 20 సంవత్సరాల అనే అమ్మాయి కంప్యూటర్ కోర్సు నేర్చుకోవడానికి కామారెడ్డిలోని గురు కంప్యూటర్ ఇన్స్టిట్యూషన్ కి సోమవారం రోజు వెళ్లి ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదని అమ్మాయి తల్లి పొదర్ల సునీత మంగళవారం మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మాచారెడ్డి ఎస్సై అనిల్ తెలిపారు.

# సహ చట్టం ఆధ్వర్యంలో ఘనంగా

## ఏపీజే అబ్దుల్ కలాం జయంతి

**సదశివానగర్, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో రాష్ట్ర డైరెక్టర్ సలీం ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని పూలమాలతో సత్కరించి, ఘన నివాళులు అర్పించిన సహచట పరిరక్షణ కమిటీ సభ్యులు. సమస్త ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన నిరాండబరుడు షి పని పితామహుడు, భారత మాజీ ప్రథమ పౌరుడు భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఘనంగా నివాళు లు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం మాట్లాడుతూ తుది శ్వాస వరకు భారత దేశానికి సేవలు అర్పించి, తుది శ్వాస వరకు భారతదేశానికి ఆయన చేసిన సేవలు గొప్పవి అని తెలియజేశారు. ఇట్టి




కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ సాదిక్ అలీ, వడ్లూరు ఎల్లారెడ్డి గ్రామ అధ్యక్షుడు మదూరి శ్రీనివాస్ గుప్తా మరియు కార్యదర్శి నితిన్ కుమార్ మరియు ప్రతినిధులు చాకలి గంగయ్య, చాకలి లింగం, చాకలి రాజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ ని సన్మానించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

**కామారెడ్డి, అక్టోబర్ 15, సూర్య మెజార్ న్యూస్ :**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి ని గ్రంథాలయ చైర్మన్ నియామకమైన మద్ది చంద్ర కాంత్ రెడ్డి తర్వాత మొట్టమొదటిసారిగా కలవడం జరిగినది ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు బిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనే శ్రీనివాస్ బి పేట మండల అధ్యక్షులు సుతార్ రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ మసూద్ తేజ ప్రసాద్ సలీం పాల్గొన్నారు ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ చైర్మన్ గా నిరుద్యోగులకు ఈ విధంగా న్యాయం చేయాలని అంతేకాకుండా కావలసినన్ని బుక్స్ అందుబాటులో ఉంచుకోవాలని పుస్తకాలను కోరారు.

# ఎల్లారెడ్డి లో అంగరంగ వైభవంగా దుర్గామాత శోభాయాత్ర ..!

## - గట్టి పోలీస్ బందొ వస్తు ఏర్పాట్లు చేసిన డిఎస్పి

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 15, సూర్య మేజర్ న్యూస్ :**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని భక్తులు ఆదివారం రాత్రి సంప్రదాయంగా గంగా ఒడికి సాగనంపారు ఎల్లాడి పట్టణ కేంద్రం తో పాటు చుట్టుపక్కల పల్లె ప్రాంతాలలో నిర్వహించిన దుర్గామాత శోభయాత్రలో ఏర్పాటుచేసిన ప్రత్యేక డీజే సౌండ్ లో పాటలకు యువతీ యువకులు నృత్యాలు చేస్తూ ఆటపాటలు, కోలాటాలు, భజన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అంతకు ముందు దుర్గామాత అమ్మవారి చీరెలు, లడ్డు, ఇతర సామగ్రిని దుర్గామాత మంటప నిర్వాకులు వేలం వేయగా భక్తులు అధిక మొత్తం లో కొనుగోలు చేశారు. వైభవంగా దుర్గామాత శోభాయాత్ర లో, శ్రీరామ్ సేన, వానర సేన, చైతన్య హిందూ యువసేన, డ్యాన్సులతో యువత సందడి చేశారు. నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారి ఒడి బియ్యం ను మహిళా భక్తులకు అందజేశారు.

మున్సిపల్ చైర్మన్ సొసైటీ వైస్ చైర్మన్ లకు ముదిరాజ్ దుర్గామాత నిర్వాహకులు శాలువాతో సన్మానం...! దేవీ నవరాత్రి ఉత్సవాల కు మండపాల నిర్వాహకులకు తొమ్మిది రోజులపాటు మండపాలకు యువతకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసినందుకు మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ సొసైటీ వైస్ చైర్మన్ మతమాల ప్రశాంత్ గౌడ్ కు ముదిరాజ్ దుర్గామాత యూత్ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ సొసైటీ వైస్ చైర్మన్ మొత్తం మాల ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ యువత భక్తి మార్గంలో నడవడానికి అన్ని రకాల సహాయ సహకారాలు ఎల్లప్పుడు చేస్తుంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఇలా భక్తి మార్గంలో నడుస్తుంటే వారి జీవితాలు ఆనందమయంగా ఉంటాయని భక్తి జీవనంలో ఒక భాగం అని వారు తెలియజేశారు యువత యువత యువకులను పొత్ర హించడమే కాకుండా వారికి అన్ని రకాలుగా సహకారాలు అందించి ముందుకు నడిపిస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం యువతతో నృత్యాలు చేశారు అనంతరం ప్రధాన వీధుల గుండా దుర్గామాత శోభాయాత్రను నిర్వహించారు తొమ్మిది రోజుల పాటు 9 రూపాలలో పూజలందుకున్న దుర్గాదేవిని భక్తులు సంప్రదాయంగా పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు ఆయాదుర్గామాత మండప నిర్వాహకులు, ఎం మహేష్, సాయి ప్రసాద్, సంతోష్, తులసి దాస్, ప్రమోద్, భరత్, సురేష్, పేలాల రాములు, నవీన్, పిన్నూరి రమేష్ అప్ప, పేషెంట్ లక్ష్మీనారాయణ, కోదూరు సంజీవ్, పుందరీ రాజు, జంగం శంబులింగం, తదితరులు పాల్గొన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డి.ఎస్.పి శ్రీనివాసులు పర్యవేక్షణలో సీఐ రవీందర్ నాయక్, ఎస్సై బొజ్జ మహేష్ గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు



